VISALAANDHRA Phone No. 75301 ఉదయం ★★★ Regd. No. H/VJ47

విశాలాంధ్ర

తెలం 5005

విశాలాంధ్ర చందా వివరాలు

	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
నెలకు	రు. 4_60	రు. 5_10
3 నెలలకు	22_50	24_30
6 నెలలకు	44_00	47_60
సంవత్సరమునకు	88_00	95_20

ఆదివారంతో సహా దినపత్రిక 25 పైసలు

ఉచితంగా పుస్తకం!

మీరు పూర్తిగా ఉచితంగా, పోస్టుఖర్చులుకూడా మీకులేకుండా 'జీవమార్గం' అనే అందమైన త్రివర్ణ ముఖచిత్రంతో ఉన్నపుస్తకం కావాలనుకుంటే మీ చిరునామా మాకు వెంటనే తెల్పండి. ఉచితంగా ఆ పుస్తకం మీకు వెంటనే పంపబడుతుంది. ఫార్ కార్నర్స్, పోస్టుబాక్సు 315, విజయవాడ-2

FAR CORNERS

సంపుటి 25 సంచిక 359 | విజయవాడ 18—4—76 ఆదివారం | 8 పేజీలు 25 పైసలు

సిద్ధిపేట, పాల్వంచ, బోధన్, వినుకొండలలో పాదయాత్రా దళాల విస్తృత ప్రచారం

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, ఏప్రిల్ 17

వ్యవసాయ కార్మికుల పేద, మధ్య తరగతి, రైతాంగ సమస్యల పరిష్కారానికి ఐక్యత అత్యవసరమని ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి, శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణ నిన్న రెండోరోజు పాదయాత్ర సాగించిన మెదక్ జిల్లా, సిద్దిపేట గ్రామాలలో ప్రజలను సమాయత్తమవుతున్నసందర్భంగా వక్కాణించారు.

బొప్పాయిపల్లి, రామునిపల్లి, మైథిలాపూర్, మంగోల్, కుకుమూరిపల్లి గ్రామాలలో సాగించిన పాదయాత్రకు జిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీ మెహినుద్దీన్, శ్రీ నరేందర్ రెడ్డి, మరి కొంతమంది కార్యకర్తలు అనుసరించారు.

గ్రామాల సమీపానికి రాగానే గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు పేద ప్రజానీకం ఆహ్వాయంగా దివ్వెలు తాయిద్యాలతో గ్రామంలోనికి తోడుకొని వెళ్లారు. ఈ బస గ్రామాలలో దాదాపు అరు వేల జనాభా అందులో హరిజనుల సంఖ్య 18 వందల వరకు ఉంటుంది.

ప్రదాని ప్రకటించిన 20 అంశాల ఆర్థిక కార్యక్రమం అమలుతీరుపై హరిజనులు, వెనకబడిన ప్రజానీకం తెలియ జేశారు.

అత్యవసర ఎదిరిత ప్రకటించిన తరువాత కొంతమందికి ఇంటి స్థలాలు లభించినప్పటికి, వున్న ప్రభుత్వ బంజరు మాత్రం పంపిణీ జరగలేదు. దుణాల పొర్యం మెరుగుపడలేదు.

కుకుమూరిపల్లిలో పేదలు పది సంవత్సరాలుగా దున్నుకొంటున్న ప్రభుత్వ బంజరు ఈనాం పట్టాల పంపిణీ జరగలేదు.

వ్యవసాయ కూలీల వేతనాలు ఎక్కువగా మూడు రూపాయలు మించి లేదు. మహిళలకు సమాన వేతనం ఇవ్వాలన్న చట్టం వున్నట్లుతెలియని పంపటనలఅసలు తెలియ వచ్చాయి.

మహిళా దినకూలి అనేక ప్రాంతాలలో 75 పైసలను మాత్రమే చెల్లిస్తున్నారు. పాలేర్లు కనిస వేతనాల అమలు జరపడం లేదు.

13 కిలో మీటర్లలో వర్షపాటించిన యీ అయిదు గ్రామాలలో మంగోలులో దాదాపు వెయ్యి ఎకరాలు, మదిన పూరిలో 100 మంది కరాలు; కుకుమూరిపల్లిలో 90 ఎకరాలు మిగులు భూమి లభించి అవకాశం వున్నట్లు తెలిసింది.

మంగోలు, మదినపూరిలలో మిగులు భూమి కలిగిన యజమానులు ఎలాంటి అభ్యంతరాలు లేకుండా ప్రభుత్వానికి స్వాధీనపరచటానికి సిద్ధంగా వున్నారు.

ఈ సందర్భంగా కుకుమూరిపల్లిలో రాత్రి జరిగిన బహిరంగసభలో శ్రీయుతులు తమ్మారెడ్డి, మొహినుద్దీన్‌లు ప్రసంగించారు.

సభకు తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ నుందురెడ్డి అధ్యక్షత వహించారు.

పాల్వంచ ఏరియాలో

పాల్వంచ ఏరియా కమ్యూనిస్టు సమితి ఆధ్వర్యంలో పాదయాత్రల కార్యక్రమం యీ నెల 13 వ తేదీనుండే ప్రారంభమైంది.

ఈ పాదయాత్రా దళానికి ఏరియా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ సూర్యనారాయణ నాయకత్వం వహిస్తున్నారు. వ్యవసాయ కార్మికసంఘం, ఏటియుసి, కమ్యూనిస్టుపార్టీ, రైతు సంఘం కార్యకర్తలు ఈ నెల 13 పాండురంగాపురం దర్శించారు. 300 మందికి పైగా వ్యవసాయ కార్మికులు, పేద రైతులు మధ్య తరగతి రైతులు సమావేశంలో పాల్గొన్నారు. కాకి కార్యదర్శి పి. వెంకటరెడ్డి అధ్యక్షత వహించారు.

పాదయాత్ర సందర్భంగా ఈ దళానికి ప్రజలు తాము ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు.

ఈ ప్రాంతంలో పట్టాదారులు ప్రతి సంవత్సరం తమ భూములకు సంబంధించి వడ్డీలని వారిని కోరింది.

మంగా రికార్డులు వ్రాయడం లేదని, భూయాజమాన్యంపై అనేక అడంకాలు కల్పిస్తున్నట్లు రైతులు తెలిపారు.

ఈ ప్రాంతం సన్నకారు రైతులకు అప్పులు లభించినట్లయితే కిన్నెరసాని నదిలో ఉన్న పేద రైతులు విపరీతంగా పంటలు పండించడానికి వీలుకలుగుతుందని అయితే, ఇంతవరకు ఎలాటి రుణాలులభ్యం కాలేదని, అలానే చేతివృత్తులవారు రుణాలు దొరకక అనేక బాధలకు గురయ్యారని పేర్కొన్నారు.

ఈ గ్రామంలో వున్న బంజరుభూమి సర్వే చేయించి పేదలకు పంచాల్సిన అవసరమెంతైనా వుంది.

అలానే, ఇనుప రక్షక వృత్తి చేసుకుని బ్రతికేవారు ప్రభుత్వ భూమిని ఇట్టలు అరవేసుకోడానికి వినియోగిస్తున్నందున ఆ భూమిని అలావినియోగించుకోవడం పలుకు బడి గల్గిన కొందరు వ్యక్తులు వారిని ఇబ్బందులకు గురిచేస్తున్నారని వివరించారు.

అనంతరం పాదయాత్రా దళం 20 అంశాల ఆర్థిక కార్యక్రమాన్ని అమలు జరిపించుకోవాల్సిన ప్రాధాన్యతను వివరించి ఈ ఉద్యమంలో దుముకగా పాల్గొనాలని వారిని కోరింది.

గుత్తి, కందుకూరు తాలూకాల్లో మహిళాదళాల పాదయాత్ర

అనంతపురం ఏప్రిల్ 17

గుత్తి తాలూకాలో ఆరాదేవి నాయకత్వాన పాదయాత్ర ప్రారంభమైంది. ఈ పాదయాత్రా దళంలో పార్వతమ్మ, వెంకటమ్మ, పెద్దముస్తాన్, మరియమ్మ, లక్ష్మీదేవి, సాయిలూమ్ భాషులు కూడా వున్నారు.

ఈ దళం విరుపల్లి, తిమ్మాపురం, అప్పతల్లి, బుర్నెకుంట, ముప్పులగుత్తి, కొండపల్లి, క్రిష్టపాడు, గ్రామాల్లో పర్యటించింది. సదిమందితో ప్రారంభమైన ఈ పాదయాత్రా దళం చివరకు 50 కి పెరిగింది.

అప్పతల్ల, క్రిష్టపాడుగ్రామాల్లో సభలు జరిగాయి. సభల్లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. క్రిష్టపాడులోనిహరిజనవాడలో ఒక బహిరంగ సభ, కొండపల్లి, తిమ్మాపురం గ్రామాల్లో మహిళా సభలు జరిగాయి. పాదయాత్రా దళం వెళ్ళిన ప్రతిచోట పేద ప్రజలు హరిజనులు పెద్దయెత్తున స్వాగతం చెప్పారు.

ఇళ్ళ స్థలాలు అలాగే చెట్టూ చేమా లేకుండా ఎడివున్న 700 ఎకరాల ఆడవి భూమికి పంచాలంటి పట్టాలకు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయాలని ప్రజలు చెప్పారు.

2 అంశాల కార్యక్రమం అమలు

కందుకూరు, ఏప్రిల్ 16

ప్రకాశంజిల్లా కందుకూరు తాలూకా మహిళా సమూహ్య ఆధ్వర్యమున శ్రీమతి కె అరుణ నాయకత్వాన 10 మంది మహిళల పాదయాత్రా దళం కొండపి నుండి ఈ నెల 12 న బయలుదేరింది. సాయంత్రం 4 గంటలకు కట్టావారిపాలెంలో శ్రీమతి సమస్యలు. 20 అంశాల ఆర్థిక కార్యక్రమం గురించి ప్రచారం సాగిస్తూ నెలివారిపాలెం

(మిగతా 2 వ పేజీలో)

వినుకొండలో

వినుకొండ తాలూకాలో మూడు పాదయాత్రాదళాల ప్రారంభ మయ్యాయి.

మొదటి దళానికి తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ వి. శివప్రసాద్, తాలూకా యువజన సంఘ కన్వీనరు శ్రీ నంగాల కోటేశ్వరరావు నాయకత్వం వహించారు.

రెండో దళానికి వ్యవసాయ కార్మిక సంఘం కన్వీనర్ శ్రీ పి. వత్యానందం ముప్పాళ గ్రామశాఖ కార్యదర్శి శ్రీ పి. అప్పయ్య నాయకత్వంవహించారు.

మూడో దళానికి తాలూకా రైతు సంఘం కార్యదర్శి శ్రీ వై. ఆంజనేయులు, కంభంపాటి గ్రామశాఖ కార్యదర్శి శ్రీ వై. కోటయ్య నాయకత్వం వహించారు.

పాదయాత్ర మొత్తం 6 గ్రామాల్లో 200 మైళ్ళకు పైగా సాగింది.

20 అంశాల ఆర్థికకార్యక్రమాన్ని దళాలు ప్రచారంచేస్తూ, ఇంతవరకు కార్యక్రమం ఎలా అమలు జరిగింది. ప్రజల నుండి తెలుసుకోవడం జరిగింది.

అంతకుముందు దళాలు బయలుదేరే ముందు పార్టీ ఆఫీసు వద్ద శ్రీ కీయ్య అధ్యక్షతన బహిరంగసభ జరిగింది.

యుగోస్లావియా విదేశాంగమంత్రి మిలోస్ మినికివిస్ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీతో చర్చలు జరిపారు.

గోదావరి బ్యారేజి, సాగర్ ప్రాజెక్టులకురు. 39.11 కోట్లు

ప్రణాళికా సంఘం ఆమోదం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17

గోదావరి బారేజికి 1976-77 సంవత్సరానికి రు. 11.11 కోట్లు కేటాయింపులను ప్రణాళికా సంఘం ఆమోదించింది.

1971 లో ప్రణాళిక సంఘం ఈ ప్రాజెక్టును ఆమోదించినప్పుడు, ప్రాజెక్టు పూర్తికి రు. 26.09 కోట్లు వ్యయమవుతుందని అంచనా వేయబడింది. అయితే ప్రస్తుతం ఇది రు. 37.42 కోట్లకు పెరిగింది.

1975 మార్చి 31 నాటికి మొత్తం రు. 10.58 కోట్లు ఖర్చుచేశారు.

1976-77 చివరి నాటికి నిర్మాణం దాదాపు పనానికి పైగా పూర్తి కావచ్చునని అంచనా.

1976 జనవరి 31 నాటికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బ్యారేజి క్రింద గల రైతుల నుండి రు. 3.91 కోట్ల మేరకు అభివృద్ధి పన్నును వసూలు చేసింది. మొత్తం రు 5 కోట్లు వసూలు చేయవలసివుంది.

1975 లో ఈ ప్రాజెక్టుకు రు. 4.5 కోట్ల డాలర్ల సహాయం అందజేసే విషయంపై ప్రపంచ బ్యాంకుతో ఒప్పందం జరిగింది. ప్రపంచ బ్యాంకు, అంతర్జాతీయ అభివృద్ధి సంస్థల సూచన ప్రకారం 1979 ఏప్రిల్ నాటికి పనులు పూర్తి చేయటానికి పథకాలను రూపొందించారు.

సాగర్‌కు రు. 28 కోట్లు

ఇది ఇలా వుండగా 1976-77 సంవత్సరానికిగాను నాగార్జున సాగర్‌కు రు. 28 కోట్లు కేటాయింపులకు ప్రణాళికా సంఘం ఆమోదించింది.

దక్షిణాఫ్రికాకు పెద్ద ఎత్తున బ్రిటన్ ఆయుధాలు

లండన్, ఏప్రిల్ 17

దక్షిణాఫ్రికాకు బ్రిటన్ తరగి పెద్దఎత్తున ఆయుధాలు సరఫరా చేసిందని సీనియర్ లేబర్ పార్టీ పార్లమెంటు సభ్యులు శ్రీ ఫ్రాంక్ అలెన్ తెలియజేశారు.

నెల రోజులలో ఆయుధసరఫరాకు సంబంధించి రెండు ఒప్పందాలు జరిగాయని అన్నారు.

ఈ ఆయుధాలను అమ్మిన బ్రిటన్ మార్కెట్ కంపెనీపై ప్రభుత్వం ఆంక్షలు విధిస్తుందో లేదో తెలియజేయాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు.

న్యూజిలాండ్ ప్రధానికి ఫ్రెంచి అధ్యక్షుని హామీ

పారిస్, ఏప్రిల్ 17

భవిష్యత్‌లో అణు పరీక్షల నన్నింటిని భూగర్భంలోనే నిర్వహిస్తామని ఫ్రాన్స్ అధ్యక్షులు గిస్కార్డుడిస్టాంగ్ హామీ యిచ్చినట్లు న్యూజిలాండ్ ప్రధాని వల్రకా విలేకరులకు నిన్న తెలియ చేశారు.

డిస్టాంగ్‌తో 50 నిముషాలపాటు జరుపబడిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ యికముందు వాతావరణంలో అణుపరీక్షలు జరపబోమని డిస్టాంగ్ హామీ యిచ్చారని అన్నారు.

ఇస్లామాబాద్‌కు మినిక్ రాక

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17

యుగోస్లావియా విదేశాంగ మంత్రి మిలోస్ మినిక్ నేడు లాహోర్‌నుండి ఇస్లామాబాదు వచ్చారు.

విదేశాంగ మంత్రి ఆగా షాహి ఆయనకు స్వాగతం పలికారు. మినిక్ వెంట 20 మంది ప్రభృతులున్నారు. పాక్‌లో ఆయన మూడు రోజులు పర్యటిస్తారు.

పశ్చిమ యూరప్ ప్రభుత్వాలలో

కమ్యూనిస్టుల ప్రాతినిధ్యావకాశాల పట్ల హెన్రీ కిసింగర్ కంగారు

(1)

బోన్, (అంకారా), ఏప్రిల్ 17

పశ్చిమ యూరప్‌దేశాల ప్రభుత్వాలలో కమ్యూనిస్టులుగనక ప్రాతినిధ్యం వహిస్తే అదేశాలపట్ల తమ సంబంధాలలో తప్పకుండా మార్పు వుంటుందని అమెరికా విదేశాంగ మంత్రి హెన్రీ కిసింగర్ తెలిపారు.

బోన్‌కు రాకెర్‌కిట్ సమావేశంలో మాట్లాడడానికి ఉద్దేశించి రాసిన ప్రసంగ వ్యాసంలో ఆయన పై విధంగా అన్నారు.

కమ్యూనిస్టులు అధికారంలోకి రావడం వల్ల పశ్చిమ యూరప్, అమెరికాల సంబంధాల మధ్య మార్పు వుండదని అనుకోవాదని కమ్యూనిస్టులకు బాధ్యాస్యమం గల ప్రభుత్వాలతో తమ ప్రజలు సన్నిహితమైన, విశ్వసనీయమైన సంబంధ బాంధవ్యాలను ఏర్పాటు కొనుకోవని కిసింగర్ చెప్పుకున్నారు.

అమెరికా నిర్ణయం లేకుండా రక్షణే లేదు: మనం తీవ్రంగా కృషి చేయకపోతే ప్రపంచేలేదు మన ఆస్తులు లేకుండా స్వాతంత్ర్యమేలేదు" అని ఆయన చెప్పుకున్నారు.

నియంతృత్వ స్థానాలనుంచి ప్రజాతంత్ర స్థానాలకు మార్పులవలసిందిగా పోర్చుగీస్ స్పెయిన్, గ్రీసు ఎదుత్వాలను అమెరికా ప్రభుత్వం ప్రోత్సహించిందన్నారు.

పశ్చిమ యూరోపులోని ముఖ్యమైన దేశాల్లో కమ్యూనిస్టులు అధికారంలో పాలుపంచుకుంటే పశ్చిమ యూరప్ పట్ల గతంలోలాగే అమెరికా రక్షణాత్మక వాత్ర నిర్వర్తించదని కూడా ఆయన తెలిపారు.

ఇటలీలో ఎన్నికలు జరిగితే కమ్యూనిస్టులు ప్రభుత్వంలో నాయకత్వ పాత్ర నిర్వహించే అవకాశాలున్న దృష్ట్యా కిసింగర్ పైవిధంగా చేశారని యు పి ఐ విలేకరి కథనం.

"మనం బహిష్కరణం కాదు. ఇతరులు మన భవితవ్యాన్ని నిర్ణయించడానికి అనుమతించం" అని కిసింగర్ అన్నారు.

స్కూటర్ ట్యూబుల ధర తగ్గింపు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17

రెండు చక్రాలు మూడు చక్రాల స్కూటర్ల ట్యూబుల ధరను ఒక్కొక్క దానికి రు. 3 తగ్గించాలని పెద్దిల్, ట్యూబుల ఉత్పత్తిదారు నిర్ణయించారు.

ఇది అత్యవసర అమలులో కొస్తుంది. ఇప్పుడు ఒక ట్యూబ్ రు 9 కే లభిస్తుంది

కేంద్ర పరిశ్రమశాఖ సెక్రటరీ శ్రీ ఎస్ ఆర్ తాల్ ఈ తగ్గింపు ఉత్పత్తిదారులు ఇప్పుడు అనంతరం పై నిర్ణయం చేశారు.

రాష్ట్రపతి నాగపట్నం రాక

నాగపట్నం, ఏప్రిల్ 17

రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్, ఆయన సతీమణి బేగం అబిదా అహ్మద్‌లు పాండిచ్చేరి నుండి నేటి ఉదయం ఐ ఎ. ఎఫ్ హెలికాప్టర్‌లో యిక్కడికి వచ్చారు.

గవర్నర్ శ్రీ కె. కె. షా జిల్లా అధికారులు వారికి సాంగతం పలికారు.

అతిథి గృహంలో కొంత కాలం గడిపిన అనంతరం వారు నాగోర్‌లోని 410 సంవత్సరాల కొలంనాటి "వర్గా"కు బయలుదేరి వెళ్ళారు. 10 కిలో మీటర్ల దారి పొడవునా వర్గా వున్న మహిళలతో బాటుకా అనేక మంది ప్రజలు వారికి ఘన కాంక్షలు తెలిపేందుకు వారులు తీరి నిలుచున్నారు.

దర్గావద్ద వర్క్ బోర్డు చైర్మన్ డాక్టర్ అమీరుద్దీన్, దర్గా మేనేజింగ్ ట్రస్టీ శ్రీ ముల్తాన్ దాదాపాహెబ్‌లు వారికి స్వాగతం పలికారు.

నిర్బంధించబడిన విదేశి విమానం విడుదల

బొంబాయి, ఏప్రిల్ 17

స్థానిక ఏజెంటు ఒక హామీ పత్రాన్ని యిచ్చిన అనంతరం మొన్న బొంబాయి విమానాశ్రయంలో నిర్బంధించిన ఉరుగ్వే మెడిటెరేనియన్ ఏయిర్‌లైన్స్‌కు చెందిన బోయింగ్ 707 విమానాన్ని కస్టమ్ అధికారులు నిన్న విడుదల చేశారు.

ఆ పత్రంపై టి.ఎం.ఎ.కస్టమ్ ఏజంట్: భారత్ ఎయిర్‌లైన్స్ అధికారులు సంతకాలు చేశారు.

గత సంవత్సరం డిసెంబర్ మాసంలో ఆ విమానం నిషేధింపబడిన వస్తువులను 28 ప్యాకెట్లలో నగరానికి తీసుకొచ్చిందనే ఆరోపణ చెయ్యబడింది.

భారతదేశంలో త్వరలో చైనా రాయబారి

పెకింగ్‌లో అధికార ప్రతినిధి వెల్లడి

పెకింగ్, ఏప్రిల్ 17

చైనాలో భారత రాయబారిగా కె. ఆర్. నారాయణన్ నియామకాన్ని చైనా అంగీకరించినట్లు నేడు ఒక అధికార ప్రతినిధి తెలియజేశారు. పెకింగ్ కూడా న్యూఢిల్లీలో యిదే పద్ధతిలో ఒక రాయబారిని పంపుతుందని చెప్పారు.

10.2 యుద్ధం తర్వాత, తొలిసారిగా చైనాకు రాయబారిని పంపనున్నట్లు గత గురువారం భారతదేశం ఒక ప్రకటన చేసింది.

ప్రపంచంలో రెండో అధిక జనాభా కలయిన రెండు దేశాలమధ్య ఏర్పడిన ప్రతిష్టంభనను తొలగించే లక్ష్యంతో యీ చర్య ప్రధానమయిన చర్యగా భావింపబడుతోంది.

భారతదేశం నియమించబడిన రాయబారి నామినన్‌పట్ల చైనా ఇదివరకే అంగీకారం తెలియజేసినట్లు, భారత రాయబారిని చైనా పంపిన తర్వాత, తాము తమ రాయబారిని భారతదేశం పంపుతామని చైనా విదేశీ మంత్రిత్వశాఖ ప్రతినిధి ఒకరు ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

సరిహద్దు యుద్ధానంతరకాలం నుండి ఉభయదేశాల రాజధానులలో రాయబార కార్యాలయాలు దౌత్యాధికారి స్థాయిలో నిర్వహింపబడుతున్నాయని తెలిపారు.

పాశ్చాత్య దేశాల వైఖరి

చైనాతో పూర్తి దౌత్య సంబంధాలు పునరుద్ధరించుకోవడంలో భారతదేశం వహించిన దూరవత్తిడి విస్తృతస్థాయిలో అనుకూల వ్యక్తం చేస్తూంటే, పాశ్చాత్య దేశాలు తమ ఆధిపత్యాన్ని కోల్పోతాయని అనేక పత్రికలు వ్యాఖ్యానించాయి.



శ్రీ కె. ఆర్. నారాయణన్

అమెరికా పత్రికలలో ప్రముఖంగా ప్రకటన

చైనాతో దౌత్య సంబంధాలు పునరుద్ధరణ విషయంలో మా స్థానం కోవం వస్తుందని భావిస్తే మీనుకొడుతుందని యింత

(మిగతా 3 వ పేజీలో)

సొంత స్పుత్నిక్ కోసం భారత శాస్త్రజ్ఞుల కృషి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16

విదేశీసాయం లేకుండా సొంతంగా స్పుత్నిక్‌లు తయారు చేసుకుంటామని భారత శాస్త్రజ్ఞులు ప్రకటించారు

అత్యాధునిక డిజైన్ రూపొందించినిర్మించగలమని తాము చెప్పినప్పటికీ "ఈ మనయానమైన యార్థాన్ని భారత శాస్త్రజ్ఞులు నిర్వహించారని సోవియట్ నిపుణుడు నొవికోవ్ నేడు వెల్లడించాడు.

పాలనలో జాప్యం నివారణకు సెక్రటేరియట్ శాఖల విలీనం

రాష్ట్ర ఎన్. జి. ఓ. సంఘ గోష్ఠి సిఫారసు

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు, ఏప్రిల్ 17

డైరెక్టోరేట్లు, సెక్రటేరియట్‌లలో ఒకే పని రెండుసార్లుచేసే పద్ధతికి స్వస్తి చెప్పేందుకు, పరిపాలనా వ్యవహారాలలో జాప్యం జరగకుండా వెంటనే పూర్తి చెయ్యడానికి వీలుగా సెక్రటేరియట్ శాఖలను ఆయా శాఖల అధినేతలతో వెంటనే విలీనం చెయ్యవలసిందిగా ప్రదేశ్ ఎన్. జి. ఓ. అసోసియేషన్ అధ్యక్షులు సి. బి. శ్రీరామకృష్ణారావు గోష్ఠి చేసిన సిఫార్సులను నేడు పత్రికలకు విడుదలచేస్తూ చెప్పారు.

గ్రామ పరిపాలనా నిర్వహణకు పూర్తి కాలం ఉద్యోగులను రిక్రూట్ చేసుకోవలసిందిగాను, తాలూకా స్థాయిలో "మోడల్" కార్యాలయాలను పటిష్టపరచడం చెయ్యవలసిందిగాను, డివిజనల్ స్థాయి ఆఫీసులను రద్దుపరచవలసిందిగాను గోష్ఠి సిఫార్సు చేసింది.

డిపార్టుమెంటల్ బడ్జెటు కేటాయింపు జరిగిన తర్వాతకూడా, ఆర్థిక శాఖ నుండి మంజూరు చెయ్యవలసినదానికు అనవసరమని మరొక తీర్మానం చేసినట్లు అసోసియేషన్ అధ్యక్షులు సి. బి. శ్రీరామకృష్ణారావు గోష్ఠి చేసిన సిఫార్సులను నేడు పత్రికలకు విడుదలచేస్తూ చెప్పారు.

గ్రామ పరిపాలనా నిర్వహణకు పూర్తి కాలం ఉద్యోగులను రిక్రూట్ చేసుకోవలసిందిగాను. తాలూకా స్థాయిలో" "మోడల్" కార్యాలయాలను పటిష్టపరచడం చెయ్యవలసిందిగాను. డివిజనల్ స్థాయి ఆఫీసులను రద్దుపరచవలసిందిగాను గోష్ఠి సిఫార్సు చేసింది.

డిపార్టుమెంటులు కోరినవి పునర్వ్యవస్థీకరించవలసిందిగాను, నివేదికలు తయారు చేసినవారికి, వాటిని తుదిపారిగా దృవీకరించిన వారికి మధ్య ఒకసంస్థకంటె ఎక్కువ వుండరాదని గోష్ఠి సిఫార్సు చేసింది అదేవిధంగా గుమాస్తాలు అందించిన "రికార్డింగ్ నోట్సు"ను మరొక సిఫార్సుతో పూర్తి చెయ్యాలని, వ్యక్తిగత ఫైళ్ళుర్దుచేసేవాటికి ప్రత్యామ్నాయంగా, అర్థిత్తలను లెక్కకట్టే కార్డు ఎద్దతి ప్రవేశ పెట్టవలసిందిగా సిఫార్సు చేసింది.

భూ సంస్కరణల తక్షణ అమలుకు ప్రభుత్వ కేసులలో వాదించడానికి ప్రత్యేక ప్రభుత్వ న్యాయవాదులతో సహా పూర్తి కాలపు అప్రూవర్ ట్రిబ్యునల్స్ నెలకొల్పవలసిందిగాను, ప్రాధాన్యత క్రమం మేరకు భూములులేని వ్యవసాయ కార్మికులకు ఆవాసాలు తయారు చేయవలసిందిగాను గోష్ఠి సిఫార్సు చేసింది

పన్నుల వసూలు వన్నుల ఎగవేత దృష్ట్యా వర్కింగ్ గ్రూపులను నియమించవలసిందిగాను, విలాస వస్తువుల పైన జకాతులు పన్నులు విధించవలసిందిగాను. నిపుణులు, తియేటర్లపై వాటి స్థానాలు పాకిస్థాన్ నిర్ణీత లేటెలు విధించవలసిందిగా గోష్ఠి విజ్ఞప్తి చేసింది.

సినీ తార అరెస్టు

ఫోర్జరీ, దగా నేరాలపై

బొంబాయి, ఏప్రిల్ 17

సినీతార శ్రీచతి రూపమాల నుదీర్ పై న్‌ను నిన్న బొంబాయి పోలీసులు ఫోర్జరీ, దగా నేరంపై అరెస్టు చేశారు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జేసిన పిర్యాదుపై పోలీసులు ఈ చర్య తీసుకున్నారు

34 సంవత్సరాల వయస్సుగల ఈ సినీ తార తల తిరుగుడు, స్పృహ కోల్పోవడం అదివర జబ్బులకు ఇక్కడి నార్ అనుపత్రిలో చికిత్స పొందుతున్నది. ఆమెను ఏప్రిల్ 30 వరకు పోలీసు కస్టడీలో వుంచుతున్నట్లు మేజిస్ట్రేట్ పుత్తయ్య యిచ్చారు. ప్రస్తుతం ఆమె పోలీసు పహారాలో అనుపత్రిలో వుంది.

ఈ కేసును దర్యాప్తు చేస్తున్న అసిస్టెంటు పోలీసు కమిషనర్ శ్రీ వారీ కంట్రాక్టరు పత్రికల వారికి కొన్ని వివరాలు తెలిపారు.

బొంబాయి పరిసరాల్లోని ఒక అతిథి గృహంలో ఆమెను కనుగొన్నామని అరెస్టుకు ముందు ఆమె 22 రత్నపు స్టాంపులు గల ఒక బట్టల మూటను బయటపడవేసిందని. ఈరత్న స్టాంపులు ప్రభుత్వ ఉన్నతాధికారులకు అందులో ఒకటి ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటుకు చెందిన దని పోలీసు అధికారి అన్నారు.

'గుజరాత్ ప్రభుత్వ కంబుంధ నియంత్రణ, ఆరోగ్యశాఖ అసిస్టెంటు డైరెక్టరు వారసాదాని చెప్పబడుతున్న ఉత్తరాల ఆధారంగా కళాత్మక వంకర చిత్రాలు తీసేందుకు రు 94 వేల మేరకు ఓవర్‌డ్రాఫ్టు సౌకర్యాలకు బ్యాంకులో దరఖాస్తులు పెట్టుకున్నారని అందులో నుండి రు 20 వేల పొందిందని శ్రీ కంట్రాక్టర్ చెప్పారు,

అయితే ఈ పథకం చెందిన 35 ప్రింటుల పంపిణీకోసం రు. 50 వేల మేరకు సౌకర్యాన్ని గుజరాత్ ప్రభుత్వ ఉన్నతాధికారి వారసిన్‌బ్బు చెప్పబడుతున్న ఉత్తరాల ఆధారంగా కళాత్మక వంకర చిత్రాలు తీసేందుకు రు 94 వేల మేరకు ఓవర్‌డ్రాఫ్టు సౌకర్యాలకు బ్యాంకులో దరఖాస్తులు పెట్టుకున్నారనీ

విశాలాంధ్ర

1976 ఏప్రిల్ 18 ఆదివారం

కుటుంబనియంత్రణ: కేంద్రవిధానం

జనాభా సమస్యపై చాలా కాలంగా ఎదురుచూస్తున్న కేంద్ర ప్రభుత్వ నైఖరి శుక్రవారంనాడు ఆరోగ్య శాఖ మంత్రి డా॥ కరణ్ సింగ్ చేసిన నూతన విధాన ప్రకటనలో స్పష్టీకరించబడింది. కుటుంబనియంత్రణ పట్ల కొన్ని రాష్ట్రాల్లో ఆయా ప్రభుత్వాలు ప్రదర్శిస్తున్న తాజా ధోరణులదృష్ట్యా పై విధానంలోని ప్రధానాంశాలను జాగ్రత్తగా పరిశీలింపవలసివుంది.

జనాభా పెరుగుదల ఒక క్లిష్టమైన సామాజిక, ఆర్థిక సమస్య. ఆర్థిక సమస్యలకు పరిష్కారంగా సిద్ధాంతరీత్యా జనాభా నియంత్రణ అన్న మాల్థస్ వాదానికి ఆధునిక, సాంకేతిక విజ్ఞాన శాస్త్ర పురోగతి, ప్రకృతి సహజవనర్లను ప్రయోజనాత్మకంగా వినియోగంలోకి తెచ్చుకోడానికి లభ్యమవుతున్న ఈ నాటి అవకాశాల దృష్ట్యా ఎప్పుడో కాలదోషం పట్టింది. కాగా ఆరోగ్య కారణాలపై పరిమితి సంతానంవల్ల కలిగే ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకొన్నప్పుడు స్వచ్ఛంద కుటుంబనియంత్రణ పద్ధతులను పాటించేట్లు ప్రజలకు నచ్చచెప్పడం ఉత్తమమైన పద్ధతి.

సామాజిక స్వభావంకల సమస్యల పరిష్కారానికి పెద్ద ఎత్తున ప్రచారం చేయడం ద్వారా ప్రజల చైతన్య స్థాయిని పెంచి వారికై వారు నివారణోపాయాలను, పద్ధతులను చేబట్టడానికి అనువైన పరిస్థితులను, వాతావరణాన్ని కలిగించాలి. ఇది జరగకుండా కేవలం చట్టాలు, శిక్షాస్మృతివల్ల మాత్రమే ఈ రంగంలో ఆశించిన ఫలితాలు సమకూరవు సరికదా కొన్ని సందర్భాల్లో ఉద్దేశించిన ప్రయోజనాలకు పూర్తిగా విరుద్ధమైన అవాంఛనీయ పరిణామాలు సంభవించడం కూడా జరుగుతుంది. మద్యనిషేధం, బాల్యవివాహాల నిరోధం, వరకట్న నిషేధంలాంటి విషయాల్లో అనుభవందృష్ట్యా ఒకటికి రెండుసార్లు ఆలోచించి మరీ ముందడుగువేయాలి. అందులోనూ విభిన్న మతాల ప్రభావం, సనాతన ఛాందస వైఖరుల పట్టు చారిత్రకంగా బలంగావున్న సమాజాలలో ఈ ముందు జాగ్రత్తలు మరీ అవసరం.

కుటుంబనియంత్రణను నిర్బంధం చేయడానికి చట్టాలు తేరున్నట్లు కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటనలు చేశాయి. ప్రభుత్వం కల్పిస్తున్న కొన్ని ప్రత్యేక సౌకర్యాలను యిద్దరికి మించి పిల్లలను కన్న తల్లిదండ్రులకు నిరాకరిస్తూ చర్యలు తీసుకోనున్నట్లు హెచ్చరించాయి. అయితే యిలాంటి అనాలోచిత అనుచిత ధాష్టీకంవల్ల ఉత్పన్నమయే పర్యవసానాలను పరిగణనలోకి తీసుకోకుండా ప్రదర్శిస్తున్న ఈ ధోరణులు అనవసర ఉద్రిక్తతలకు, ఆందోళనకు మాత్రమే దారి తీస్తాయి.

కేంద్ర ప్రభుత్వం తాజాగా ప్రకటించిన విధానంలో ఈ సందర్భంగా గమనించదగ్గ అంశాలున్నాయి. కుటుంబనియంత్రణను నిర్బంధంచేసే యోచన ప్రస్తుతానికి లేదని విస్పష్టంగా పేర్కొనడం అందులో మొదటిది. వివాహ యోగ్య వయోపరిమితి పెంపుదల, స్వచ్ఛందంగా కుటుంబనియంత్రణ పద్ధతులను అనుసరించేవారికి యితోధిక రాయితీలు వగైరా చర్యల ద్వారా నచ్చచెప్పే ప్రయత్నాలకు ప్రాధాన్యం యివ్వడం రెండవది.

జనాభా పెరుగుదలనల్లపార్లమెంటు, శాసనసభలలో ప్రాతిధ్యానికి సంబంధించి మరో మూడు దశాబ్దాల వరకు 1971 జనాభా లెక్కలే ప్రాతిపదికగా వుంటాయని చెప్పడం జరిగింది. అలాగే కేంద్రం నుండి జనాభాసబట్టి ప్రణాళికా సాయం, సుంకాలలో వాటా, వివిధ రకాల గ్రాంట్లకు సంబంధించి రాష్ట్రాలకు జరిగే కేటాయింపులుకూడా అదే ప్రాతిపదికపై కొనసాగుతుందని విస్పష్టీకరించబడింది. కేంద్రం అందచేసే ప్రణాళికా సాయంలో 8 శాతం మొత్తాన్ని ఆయా రాష్ట్రాలు కుటుంబనియంత్రణ విషయంలో చేస్తున్న కృషినిబట్టి నిర్ణయించబడుతుంది. అలాగే వివిధ రంగాలలో పనిచేసేవారు స్వచ్ఛందంగా కుటుంబనియంత్రణను పాటించేందుకు సామూహిక ప్రోత్సాహక పథకాలను ప్రవేశపెట్టాలన్నది యిందులోని మరో ముఖ్యాంశం. ఈ విధానాన్ని మొత్తంగా పరిశీలించినపుడు కుటుంబనియంత్రణపట్ల కొన్ని రాష్ట్రాలు వ్యక్తపరచిన అవసవ్య ధోరణుల పునఃపరిశీలనకు తోడ్పడేదిగా వుందనే చెప్పొచ్చు.

విద్యుదీకరణలో మహాత్మవంతం పనిపూర్తి

చీఫ్ ఇంజనీర్ వెల్లడి

విజయవాడ ఏప్రిల్ 16

విజయవాడ గూడూరు రైలు మార్గం విద్యుదీకరణను 1976 సెప్టెంబరి నాటికి పూర్తి చేయగలమని యుద్ధప్రాతిపదికపై పని సాగుతున్నట్లు చీఫ్ యింజనీరు శ్రీ ఎస్. వి. యస్ మూర్తి తెలిపారు.

ఈ ప్రాజెక్టులో మొత్తంమీద దాదాపు ముప్పైవంతు పని పూర్తయిందని మొత్తం 40 కోట్ల వ్యయంలో యిప్పటికి రు. 11.50 కోట్లు ఖర్చు చేశామని ఆయన అన్నారు.

మొత్తం 740 ట్రాక్ కిలో మీటర్లున్న ఈ మార్గంలో యిప్పటికి 410 కిలోమీటర్లు పనులు పూర్తయినట్లు వేయబడ్డ 300 ట్రాక్ కిలో మీటర్లలో సిగ్నలింగ్ పనులు నేడు జరుగుతున్నాయి.

ఈ మార్గాన్ని డిజైలైజ్ చేసి ఇదులో కిడ్యుత్ మార్గంగా మార్చడంవల్ల ఏటా రూ. 4½ కోట్లు ఖర్చులు తగ్గుతాయని ఆయన తెలిపారు. (వి.వి.)

త్వరలో శ్రీమతి గాంధీ యుగోస్లావియా పర్యటన

బెల్గ్రేడ్, ఏప్రిల్ 16

త్వరలోనే యుగోస్లావియాను భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ పర్యటించవచ్చునని యుగోస్లావియా వార్తా సంస్థ టాన్‌జుగ్ నిన్న ఇక్కడి తెలిపింది.

యుగోస్లావియా విదేశాంగ మంత్రి మిలన్ బ్రుక్. ప్రధాని శ్రీమతి గాంధీకి నిన్న ఆహ్వానాన్ని అందజేశారు. ఆయన ప్రస్తుతం అధికారిక పూర్వకంగా భారతలో పర్యటిస్తున్నారు.

మిట్టు డీజిల్ అయిల్ అదా ఆపుతుందని డీజిల్ వల్ల పెద్ద మొత్తంలో విదేశీ మారక ద్రవ్య ఆదాఅవుతుందని ఆయనచెప్పారు.

విజయవాడ-గుంటూరు, తెనాలి మార్గాన్ని విద్యుదీకరణ చేస్తే ప్రతిరోజూ కూడా పని జరుగుతుందని ఆయన చెప్పారు. (వి.వి.)

పశ్చిమబెంగాల్లో శ్రీ జార్జ్ ఫెర్నాండెస్ ప్రభృతుల పాదయాత్ర

(విశాలాంధ్ర విలేకరి)

కలకత్తా, ఏప్రిల్ 16

20 అంశాల ఆర్థిక కార్యక్రమం సత్వర అమలుకు, కార్యక్రమ అమలు తీరును పరిశీలించేందుకు తిరువనంతపురం జాతీయ సమితి సమావేశం నిర్ణయం మేరకు నందలాది కమ్యూనిస్టుపార్టీ, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం కార్యకర్తలతో పశ్చిమ బెంగాల్‌లోని మూడు జిల్లాలలో నాలుగు కేంద్రాలనుండి పాదయాత్ర దళాల పుర్యటనం నిన్న ప్రారంభమయింది.

భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యదర్శివర్గ సభ్యులు శ్రీ జార్జ్ ఫెర్నాండెస్ దక్షిణ బెంగాల్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ గోపాల్ బెనర్జీ, జాతీయ సమితి సభ్యులు శ్రీమతి రేణుచక్రవర్తి, కనాయ్ భౌమిక్, మహమ్మద్ ఎలియాస్ యితర ప్రముఖ నాయకులు పాదయాత్రా దళాలకు నాయకత్వం వహించారు.

24 పరగణాల దక్షిణ జిల్లాలోని కక్డ్వీప్‌లో నందనుండితో ఒక పాదయాత్రా దళానికి శ్రీ జార్జ్ ఫెర్నాండెస్ గుప్తా, కనాయ్ భౌమిక్‌లు నాయకత్వం వహిస్తున్నారు. పాదయాత్రా ప్రారంభానికి ముందు కక్‌ద్వీప్ బహిరంగ సభ జరిగింది.

నాదియా జిల్లాలోని గంగాపూర్ వద్ద శ్రీ గోపాల్ బెనర్జీ, 24 పరగణాలు ఉత్తర జిల్లాలో బి గంగవద్ద శ్రీమతి రేణూచక్రవర్తి, హూగ్లీ జిల్లాలో జగతీబల్లా హూగ్లీ వద్ద ఎ. బి. టి. యు సి. అధ్యక్ష కార్యదర్శులు శ్రీ మహమ్మద్ ఎలియాస్ జుజన్ బెనర్జీలు పాదయాత్రా దళాలకు నాయకత్వం వహిస్తున్నారు.

మొత్తం రాష్ట్రమంతటా పాదయాత్రలకు విస్తృత దళాల వివరాలు త్వరలో ప్రకటించబడుతాయి.

రాజశేఖర్‌రెడ్డిచే పాదయాత్రకు ప్రారంభోత్సవం

చుదుమూర్ ప్రాంతంలో

హైదరాబాద్, ఏప్రిల్ 16

ఈనెల 18 వ తేదీ నల్లగొండ తాలూకా చుదుమూర్ ప్రాంతంలో దాదాపు 20 గ్రామాలు సమ్యటించే పాదయాత్ర దళానికి ఖరంపల్లి గ్రామంలో కేంద్ర కార్యదర్శివర్గ సభ్యులు శ్రీ ఎస్. రాజశేఖరరెడ్డి ప్రారంభిస్తారు.

ఈ దళంలో శ్రీ కె. ప్రభాకర్ రెడ్డి, తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ మెండు రామచంద్రారెడ్డి, పశోయకార్యదర్శి శ్రీ బిక్కయ్య, శ్రీ గులాం రసూల్ సభ్యులు రెండు రోజులపాటు పర్యటించి బృందానికి నాయకత్వం వహిస్తారు.

విశాఖజిల్లాలోని 441 గ్రామాలలో చెరుకుపంటకు 'రెడ్-నాట్' వ్యాధి

—ప్రభుత్వ గెజెట్ ప్రకటన

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, ఏప్రిల్ 17

విశాఖపట్నం జిల్లాలో 441 గ్రామాలను చెరుకు పంటకు "రెడ్ రాట్" వ్యాధి సోకిన ప్రాంతాలుగా ప్రభుత్వం గెజెట్ ద్వారా ప్రకటించింది.

వ్యాధి ఇతర ప్రాంతాలకు వ్యాపించకుండా నివారణ చర్యలు చేపట్టాలని రైతాంగానికి అందుకు రోడ్డులు నిర్వాలని వ్యవసాయశాఖ అధికారులను ప్రభుత్వం ఆదేశించింది.

ఈ వ్యాధి శ్రీకాకుళంకేలాను కూడ వ్యాపిస్తున్నదని ప్రకటనలో పేర్కొన్నది.

వ్యాధి సోకిన ప్రాంతాల నుండి చెరుకు విత్తనాలను తీసుకోవాలని రైతాంగాన్ని హెచ్చరించింది.

వ్యాధి నివారణోపాయాలకై ప్రభుత్వం అదనంగా సుగరీ కేన్ ఇన్‌స్పెక్టర్లను, అసిస్టెంట్ ఎగ్రికల్చరిస్టు అధికారులను నియమించినట్లు తెలియచేశారు.

రెడ్-నాట్ వ్యాధి సోకిన గ్రామాలు దాదాపుగా తాలూకాలో 219 అనకాపల్లిలో 90 ఎలమంచిలిలో 112 గ్రామాలన్నవి.

ఖమ్మం తాలూకాలో పాదయాత్ర

ఖమ్మం ఏప్రిల్ 16

ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శివర్గ సభ్యులు శ్రీ దాసరి నాగభూషణరావు నాయకత్వంలో ఏడు ఖమ్మం తాలూకాలో పాదయాత్ర జరిగింది.

ఉదయం 8 గంటలకు పాదయాత్రారంభం వింతపల్లి గ్రామం వెళ్ళేసరికి గ్రామకమ్యూనిస్టుశాఖ కార్యదర్శి శ్రీ యం. కృష్ణమూర్తి నాయకత్వాన దాదాపు 100మంది పెన్, పెన్సిలు డబ్బు వాయిద్యాలతో ఎదురేగి మనంగా స్వాగతంచెప్పి గ్రామంలోకి తీసుకొని వెళ్ళారు. ఆ తరువాత గ్రామంలో 500 మందితో ఊరేగింపు జరిగింది.

తమకు ఇళ్ళ స్థలాలు కావాలని పేద ప్రజలు పాదయాత్రా దళాలతో చెప్పుకొన్నారు అక్కడ జరిగిన బహిరంగసభలో శ్రీ దాసరి నాగభూషణరావు ప్రసంగించారు

ఆ తరువాత దళం తిరుమలాయపాలెం వెళ్ళేసరికి గ్రామసర్పంచ్ శ్రీ ఆళ్ళ అప్పయ్య, వార్డు శాఖ కార్యదర్శి శ్రీ ఆళ్ళ నీలాకాయయ్య నాయకత్వంలో ప్రజలు స్వాగతం చెప్పారు. ఆ తరువాత గ్రామంలో ఊరేగింపు జరిగింది.

పాదయాత్రా దళం అమరజీవి రావూరి బుచ్చిరామయ్య మెమోరియల్ హాలుకు చేరుకొన్న తరువాత స్మారకస్తూపంపై శ్రీ దాసరి నాగభూషణరావు పుష్పగుచ్ఛాలు వుంచారు.

గ్రామంలో 50 మంది పేద ప్రజలు ఆవ్యుకోసరం ధరఖాస్తులు పెట్టుకొనగా కేవలం ఒక్క చేనేత కార్మికునికి మాత్రమే అప్పు దొరకిందని చెప్పాడు.

అంతేగాకుండా 70 మంది హరిజనులు ఇళ్ళ స్థలాలకి దరఖాస్తులు పెట్టుకుంటే అతీగతీ లేదని అక్కడి హరిజనులు తెల్పారు.

పాదయాత్రాదళం అక్కడినుండి కొక్కిరేణి గ్రామం చేరుకొంది యాత్రాదళంలో ఖమ్మం పట్టణ కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ వాడుపల్లి వెంకయ్య, శ్రీ వాగా పెంకటేశ్వరరావు, జిల్లా విద్యార్థి ఫెడరేషన్ కార్యదర్శి శ్రీ వెంకటేశ్వర్లు వున్నారు.

బ్యాంకు ఉద్యోగుల సంఘీభావం

ఖమ్మం, ఏప్రిల్ 17

ప్రధాని ప్రకటించిన 20 అంశాల ఆర్థిక కార్యక్రమం అమలుకోసం కమ్యూనిస్టుపార్టీ గ్రామీణ ప్రాంతాల్లో జరుపుతున్న పాదయాత్రా ప్రచారకార్యక్రమం యెడ ఉత్సాహం కలిగిన ఖమ్మం బ్యాంకు ఉద్యోగులు తాము కూడా గ్రామీణ ప్రాంతాలకు వెళ్ళి, పేద ప్రజలకు కావలసిన రుణ సౌకర్యాలను గురించి, వారి ఇళ్ళస్థలాలను గురించి స్వయంగా తెలుసుకునేందుకు నూతన 16వ తేదీనాడు రాష్ట్రకమ్యూనిస్టు సమితి కార్యదర్శివర్గ సభ్యులు శ్రీ దాసరి నాగభూషణరావు పిలుపు మేరకు బ్యాంకులకు చెందిన ఏడు గురు ప్రతినిధులు యర్రంపేట యెండలో వారి వెంట పాదయాత్ర జరిపే గ్రామీణ ప్రాంతాలలో నివసించే పేదప్రజల స్థితిగతులను తెలుసుకున్నారు

ఏనాడూ శ్రమ చేసుకొని బ్యాంకు ఉద్యోగులు అర్థిక కార్యక్రమాన్ని అమలు పరిచేందుకు మండు ఎండలో పాదయాత్రలు జరిపి తమ సంఘీభావాన్ని ప్రకటించినందుకు శ్రీ దాసరి వారిని అభినందించారు.

పాదయాత్రలో పాల్గొన్న బ్యాంకు ఉద్యోగులు: ఖమ్మం బ్యాంకు ఉద్యోగుల సమన్వయ సంఘం సహాయ కార్యదర్శి శ్రీ వి. సుధాకర్ (యూనియన్ బ్యాంక్) ఉపాధ్యక్షులు శ్రీటి ప్రకాశరావు (సెంట్రల్ బ్యాంక్) కోశాధికారి శ్రీ డి. వి. రామారావు (కెనరా బ్యాంక్) శ్రీ జి. నాగేశ్వరరావు. శ్రీ యం రామమోహన్ రావు (స్టేట్ బ్యాంకు), శ్రీ వి. యాదగిరి (కెనరా బ్యాంకు). శ్రీ ఎ. ఎస్ వి. హరిహరరావు (నెల్లూరు ఎర్రి స్టేట్ బ్యాంకు). (వి. వి.)

మంగళగిరి తాలూకా పాదయాత్ర దళం

మంగళగిరి, ఏప్రిల్ 16

నేడు నూతక్కినుండి బయలుదేరిన పాదయాత్రాదళం నేడు ఉదయం పెన్నాపురమునుండి బయలుదేరి పాతూరు, కొండవీడు, గుండిమెడ, మలి పూడి పెనుమడ పూడి, చింతపల్లిపూడిలలో ఎర్పాటుచేసి ఆ గ్రామాలలోని ప్రజల సమస్యలను గురించి తెలుసుకున్నారు

మల్లెంపూడిలో హరిజనులకు యిచ్చిన 30 యిళ్ళను వారికి స్వాధీనం చేయక పోవడంతో నిన్న తహసీల్దార్ వచ్చి వారికి అగ్నిహోత్రం తిరిగి యిప్పించాడు. వారం రోజుల్లో పాదయాత్ర దళంలో కలసి పుత్సాహంగా పెనమడపూడి చినమడపూడిల వరకూ వచ్చారు. 30 మంది సభ్యులున్న యీదళానికి తాలూకా కమ్యూనిస్టుసమితి కార్యదర్శి సభ్యుడు శ్రీ రావుల కేశారెడ్డి తాలూకా వ్యవసాయ కార్మిక సంఘ అధ్యక్షులు రంగం ఎలిశెట్టికు చెందిన ఈ ధోరణులు

మహిళల పాదయాత్ర

(1 వ పేజీ తరువాయి)

శ్రీ అంజల శివరామకృష్ణయ్య. యువజన నాయకులు శ్రీ బిమిరెడ్డింగారెడ్డి, మాజీ కార్యదర్శి శ్రీ వల్లూరు కోటేశ్వరరావు, తాడేపల్లి శాఖ కార్యదర్శి శ్రీ బండి రామిరెడ్డి నాయకత్వం వహిస్తున్నారు.

పెదకాకాని సెంటర్‌నుండి గుంటూరు తాలూకాదళం

గుంటూరు తాలూకా పాదయాత్రదళం నేడు ఉదయం పెదకాకాని సెంటరునుండి జిల్లా వ్యవసాయ కార్మిక సంఘ అధ్యక్షులు శ్రీ దొడ్డా కృష్ణానందం ఎళకాకివ్యాకాణ అనంతరం జయ జయ ధ్వానాలతో బయలుదేరింది.

గుంటూరు తాలూకా పార్టీ నాయకులు శ్రీ తొన్నల రామారెడ్డి నాయకత్వం వహించారు ఏనూరు యువజన నాయకులు శ్రీ సుబ్రహ్మణ్యం, విద్యార్థి సమాఖ్య నాయకులు శ్రీ తొన్నల శేషారెడ్డి ఫ్రెడ్ యూనియన్ నాయకులు శ్రీ పూల వెంకయ్య యింకా 25 మంది కార్యకర్తలతో కూడిన ఈ దళం పెదకాకాని, కొప్పురావూరు, నందివెలుగు మీదుగా రాత్రికి గొల్లపూడి చేరుకుంది

20 అంశాల కార్యక్రమాన్ని, ప్రస్తుత వరిస్థితులను వివరిస్తూ అయా గ్రామాల రైతులు, వ్యవసాయ కార్మికుల సమస్యలను వరిశీలిస్తూ, వివరాలను సేకరిస్తూ దళం ప్రచారం చేసింది. (వి. వి)

బోధన్ తాలూకాలో

భారత కమ్యూనిస్టులు శ్రీ ఎలమర్తిపై నిన్న నిజామాబాద్ జిల్లా, బోధన్ తాలూకాలోని కర్నాపల్లి, మునగాల ఎహెడ్, మేడ్‌పల్లి గ్రామాలలో పాదయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు

ఈ కార్యక్రమానికి తాలూకా కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ సేమూరి బాలయ్య, శ్రీ పి. కామ్యూరి, శ్రీ కొర్రపాటి సాంబయ్య, శ్రీయిల్లయ్య12 మంది పార్టీ కార్యకర్తలు నాయకత్వం వహించారు

ఈ సందర్భంగా మూడు గ్రూప్ మీటింగులను జరిపి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ 20 అంశాల ఆర్థిక కార్యక్రమాన్ని అమలు జరిపించుకోవటంవల్ల కలిగే లాభాలను ప్రజలకు నాయకులు వివరించారు.

ఈ పాదయాత్ర కార్యక్రమంలో ప్రజలు అమిత ఉత్సాహంతో పాల్గొనడంతో, ఈ గ్రామాలలోని ప్రజలకు మంచి ఉత్తేజం కలిగించింది, ఈ గ్రామాలలోని ప్రజలు తమ సమస్యలను బాధలను, నాయకులకు వివరించి వీటిని పరిష్కరించేందుకు అధికార్లవద్దకు రాయబారం పంపాలని కోరారు.

సమస్యలను మెమొరాండంద్వారా సబ్-కలెక్టరుకు ఇతరులున్నతాధికారి దృష్టికి తీసుకెళ్ళి, త్వరలో వీటిని పరిష్కరించటానికి కృషి చేస్తామని నాయకులు హామీ యిచ్చారు.

సభ అనంతరం ప్రతి గ్రామంలోని ప్రజలు అధిక సంఖ్యలో పాదయాత్రలో పాల్గొని, పాదయాత్ర విజయవంతం కావాలని ఆశీస్సులందించారు.

నల్గొండ జిల్లాలో 230 గ్రామాల్లో ప్రచారానికి నిర్ణయం

370 మందితో 15 దళాలుగా ఏర్పడి 230 గ్రామాలలో ఏప్రిల్ 19 నుండి పాదయాత్రలు ప్రారంభించాలని ఇటీవల సమావేశమైన నల్గొండ జిల్లా కమ్యూనిస్టు సమితి నిర్ణయించింది. ముఖ్యంగా రైతులు, వ్యవసాయ కార్మికులు పాదయాత్రా దళాల్లో ఎక్కువ సంఖ్యలో పాల్గొనడానికి సుముఖత ప్రకటించారు.

సమావేశంలో ప్రదేశ్ కమ్యూనిస్టుసమితి కార్యదర్శివర్గ సభ్యులు శ్రీ కె. ఎల్. మహేంద్ర ప్రసంగిస్తూ జాతీయ, అంతర్జాతీయ పరిస్థితులపై వివరించారు.

ప్రయివేట్ కంపెనీల లాభాలు పెరుగుదల

డివిడెండ్లు పంపిణీ తగ్గినట్లు ఆర్థిక వ్యవహారాల అధ్యయనంలో వెల్లడి

బొంబాయి, ఏప్రిల్ 17

ప్రయివేట్ రంగంలోని పెద్ద కంపెనీల ఉత్పత్తి, అమ్మకాలు, లాభాల వివరాల (వస్తువుల చిల్లరపు అనంతరం) 1974-75 లో గణనీయంగా పెరిగింది

కాగా, ప్రకటించిన డివిడెండ్లు అంతకు ముందు సంవత్సరంకన్నా తక్కువగా వున్నాయి. వర్తమాన సంవత్సరం 375 కంపెనీలకు సంబంధించి లాభాలు 79.3 శాతానికి పెరిగాయి అంటే రు. 160 కోట్ల నుండి 286 కోట్లకు పెరిగాయి

1974-75 లో 371 పెద్ద పబ్లిక్ లిమిటెడ్ కంపెనీలకు సంబంధించిన ఆర్థిక వ్యవహారాల అధ్యయనంలో ప్రయివేట్ పరిశ్రమల వస్తువుల విలువలు, వసూళ్లు రు. 310 కోట్లకు పెరిగింది.

వ్యక్తిమమ్యాయని నేడిక్కడ కనుగొనబడిన రిజర్వు బ్యాంక్ తాజా బులిటెన్‌లో ప్రచురించబడింది.

అమ్మకాలన్నవి ఉత్పత్తి అత్యధికంగా పుర్వందువలన ఆ కంపెనీలు మధ్యంతర ఇన్వెంటరీలో గణనీయంగా పెరుగుదల వుండటం మరొక ధోరణి అని ఆ అధ్యయనం పేర్కొంటోంది

ప్రయివేటురంగంలోని పబ్లిక్ లిమిటెడ్ కంపెనీల ఉత్పత్తి 1974-75 లో 30.3 శాతం అనగా రు. 8,260 కోట్లకు పెరిగింది. అయితే, అదే సమయంలో అమ్మకాలు 7.0 కోట్లు. ఇది ఉత్పత్తి కంటే తక్కువ పరిమాణం వస్తువుల విలువలు, వసూళ్లు రు. 310 కోట్లకు పెరిగింది.

చైనా రాయబారి

(1 వ పేజీ తరువాయి)

వరకూ భావిస్తూ వచ్చిన పరిణామాలు చైనా సోవియట్-బార్డర్-సోవియట్ సంబంధాల దృష్ట్యా న్యూఢిల్లీ నిర్ణయాలకు కలం ప్రాధాన్యతను అందచేస్తున్నారు

చైనాతో పూర్తి స్థాయి దౌత్య సంబంధాలు పునరుద్ధరణకు భారతదేశం ప్రదర్శించిన చొరవకు సంబంధించిన వార్తను క్రిస్టియన్ సైన్స్ మానిటర్ నేడు ప్రచురించింది. ఈ మాటన పరిణామం పలితం ప్రపంచంలోని మూడవ వంతు ప్రజలపై ప్రత్యక్షంగాను, మిగిలిన అనేకమంది ప్రజలపై పరోక్షంగాను వుంటుందని వ్యాఖ్యానించింది

నిన్న పార్లమెంటులో భారత విదేశాంగ మంత్రి వై. బి. చవాన్ చేసిన ప్రకటనను, అమెరికాలోని అత్యధిక సంఖ్య పత్రికలు మొదటి పేజీలో ప్రముఖంగా ప్రకటించాయి ఒక్క క్రిస్టియన్ సైన్సు మానిటర్ మాత్రం వ్యాఖ్యానంలో ప్రచురించింది.

పూర్తి స్థాయి దౌత్య సంబంధాలు నెలకొల్పుకోవాలని న్యూఢిల్లీ, పెకింగు వచ్చిన అభ్యర్థనపట్ల వాషింగ్టన్ అరికాడులు, పెకింగ్‌లని పాశ్చాత్య దేశాల దౌత్యోద్యోగులు ఆశ్చర్యం వ్యక్తంచేసినట్లు వార్తలు వచ్చాయి.

హనాకాబో ఫెంగ్ ప్రభుత్వం యిటువంటి ప్రధాన విధాన నిర్ణయంతీసుకోడానికి సిద్ధంగావున్న సూచనలేమీ తమకు తెలియరావడంతో పెకింగ్‌లని పరిశీలకులు ఆశ్చర్యం వ్యక్తంచేసినట్లు వార్తలు తెలిపాయి.

టోకియో వార్తా సంస్థ తథనం

చైనా, భారత్ సంబంధాల పునరుద్ధరణ అభిప్రాయంవల్ల 15 సంవత్సరాల అనంతరం యిప్పుడు పెకింగ్‌లో హర్షం వ్యక్తం చేయబడుతున్నట్లు చైనా రాజధాని నుండి టోక్యో వార్తా సంస్థ నేడు పంపిన వార్తలో తెలిపింది.

ఆసియా విషయంలో నిర్జీవంగావలసి ఉన్న దౌత్య సంబంధాలను గురించి చైనా ఒక పరిష్కారానికి వచ్చిందనీ, భారత దేశానికి నూతన సీనియర్ దౌత్యోద్యోగి కె. ఆర్. నారాయణన్‌ను నియమిస్తూ నిన్న న్యూఢిల్లీ చేసిన ప్రకటనపై పరిశీలకులు వ్యాఖ్యానించినట్లు తెలియచేసింది.

పార్లమెంటులో విదేశాంగమంత్రి శ్రీ వై. బి. చవాన్ నిన్న ప్రధాన విధాన నిర్ణయ ప్రకటన చేస్తూ, భారతదేశం తీసుకున్న చర్య లాంటి చర్యనే చైనా కూడా అనుసరిస్తోందని భారత్ అభిప్రాయపడినట్లు తెలిపారు. ప్రత్యేకించి తన పరిహద్దుదేశాలతో స్నేహ సంబంధాలు నెలకొల్పుకోవాలనే భారత దేశ విధానానికి అనుగుణంగా. భారత ప్రభుత్వం పై నిర్ణయం చేసినట్లు ఆయన చెప్పారు.

అసియాలోని తన పెద్ద పరిహద్దుదేశంతో పూర్తి దౌత్యసంబంధాలు పునరుద్ధరించుకోవాలని న్యూఢిల్లీ చేస్తున్న యత్నంపట్ల చైనా అధికార పత్రికలు, పెకింగ్ రేడియో యింతవరకు నిర్లక్ష్యంగా వుండిపోయాయి. అయినప్పటికీ, పెకింగ్ యీ సమస్యపై త్వరలోనే లాంఛనప్రాయంగా ఒక ప్రకటన చేస్తుందని క్యోడో వార్తాసంస్థ తెలిపింది

1961 లో ఉభయ దేశాల రాయబారులను ఉపసంహరించుకున్న తర్వాత ఉభయ దేశాల రాజధానులలని రాయబార కార్యాలయాలు దౌత్యోద్యోగుల అధికారంక్రిందనే వుండిపోయాయి.

పెకింగ్-ఢిల్లీ సంబంధాలమధ్యసంక్షోభం తొలగడం మాత్రమే కాకుండా, 1962 నాటి హనాకు ఫెంగ్ నూతన ప్రభుత్వ విదేశాంగ విధానంలో యిది గణనీయమైన తొలి అంశమైనందున యీపరిణామానికి అధికతర ప్రాధాన్యత కలదనివిశ్లేషకులు చెబుతున్నారు.

విదేశాంగశాఖలో సీనియర్ సభ్యుడయిన నారాయణన్ (55) రెండు నెలల్లో బహుశా జూలైలో పెకింగ్‌లో తన పదవిలో ప్రవేశిస్తాడు. ఢిల్లీలో ఒక దిపా రాయబారిగావని చేసిన నారాయణన్ చైనా వ్యవహారాలలో నిపుణుడు ఆయన 1960 నుండి 1967 వరకు విదేశీ మంత్రిత్వశాఖ చైనా విభాగంలో డైరెక్టరుగా పనిచేశారు.

ఎ.ఐ.సి.సిలో రాజ్యాంగ సవరణపై మార్గదర్శక సూత్రాల రూపకల్పన

కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ బారువా వెల్లడి

తంజావూరు, ఏప్రిల్ 17

స్వరణ్‌సింగ్ కమిటి పేదిక ప్రాతిపదికగా రాజ్యాంగంలో చేయవలసిన మార్పులకు సంబంధించిన మార్గదర్శక సూత్రాలను పచ్చే నెలలో ఢిల్లీలో జరుగనున్న ఎ. ఐ. సి. సి సమావేశం రూపొందించగలదని కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ డి. కె. బారువా తెలియచేశారు.

ఈ విషయంపై తర్వాతి ఒక రోజంతా కేటాయించడం జరిగిందనీ నిన్న పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఆయన చెప్పారు

ఎ. ఐ. సి. సి రాజ్యాంగ సవరణపై నిర్దిష్టంగా ఎలాంటి ప్రతిపాదనలను రూపొందించడం లేదని, అయితే స్థూలంగా మార్గదర్శక సూత్రాలను నూచిస్తుందని చెప్పారు

20అంశాల ఆర్థిక కార్యక్రమంతో పాటు ముఖ్యంగా పర్తి జరుగుతుందన్నారు.

కార్మికుల హక్కులకు సంబంధించి మాత్రమే కాకుండా. సమాజంపట్ల వారికి గల బాధ్యతలను నిర్దిష్టంగా పేర్కొంటూ సమగ్ర కార్మిక చట్టాన్ని చేయవచ్చునని ఆయన సూచించారు.

బలహీన వర్గాల, గ్రామీణ ప్రజల ప్రయోజనాల నిమిత్తం భూ సంస్కరణలకు సంబంధించి మరిన్ని చట్టాలు చేయవచ్చునని అన్నారు. ప్రస్తుతం వున్న భూ సంస్కరణల చట్టాలలోని లోపాలను తొలగించడానికి వీటిని చేయడం జరుగుతుందన్నారు.

అంతకు ముందు ఐ.ఎన్.టి.యు.సి. తమిళనాడు యూనిట్ ఏర్పాటు చేసిన కార్మిక సమావేశంలో మాట్లాడుతూ,

పార్లమెంట్ అధికారాలపై శ్రీ అంతూలే

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17

రాజ్యాంగాన్ని సవరించడానికి పార్లమెంటుకు అధికారం వుందని. ఈ విషయాన్ని సుప్రీంకోర్టు అనేక తీర్పులలో ధృవీకరించిందని ఎ. ఐ. సి. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. ఆర్. అంతూలే తెలిపారు.

అరాకాజాకి యిచ్చిన ఇంటర్వ్యూలో ఆయన నన్ను పై విధంగా తెలిపారు. న్యాయ వ్యవస్థ పార్లమెంటు ప్రజాస్వామ్యానికి స్తంభాలవంటివని, ఇవి అన్ని ప్రజలకు దాస్యమని తెలిపారు.

ప్రజాభిప్రాయాన్ని పార్లమెంటు ప్రతిబింబిస్తున్నదని చెప్పారు. అంటే కాని ఇదేదో సంవత్సరాలు ఏర్పాటు చేసిన సంస్థ కాదని అన్నారు.

శ్రీ అంతూలే స్వరణ్ సింగ్ కమిటి కార్యదర్శి.

రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలలో పొందుపరచబడిన విధంగా ప్రజల సామాజిక క్షేమాన్ని సాధనకు రాజ్యాంగం ఒక సాధనమని చెప్పారు.

ప్రాథమి

వీరేశలింగం పంతులు

(శ్రీ వి. పి. తిరువాయి)

రచించిన 'రాజశేఖర చరిత్ర'లో, 19 వ శతాబ్దపు చివరి దశకంలో బయలుదేరిన 'దుర్గేశనందిని' (1896) లో అవతరించింది.

వీరేశలింగంగారి రాజశేఖర చరిత్ర 1878 లో వెలువడింది.

ఇంకేమి తన 'దుర్గేశ నందిని' నవలను యిచ్చి వృద్ధాప్యాన్ని "సర్ వాల్టర్ స్కాట్ (1771-1832) 'వేవర్ లీ' నుండి తీసుకున్నాడని గ్రహించడం అవసరం అలాగే, వీరేశలింగంగారి రాజశేఖర చరిత్రకి మూలం గోల్డ్ స్మిత్ (1728-1774) 'వికార్ ఆఫ్ వేక్ ఫీల్డ్'.

ఎంచేత, అలాగే వాటి మధ్య భేదంకూడా నిక్కచ్చిగా గమనిద్దాం.

మధ్య యుగంనాటి ప్రభువులపట్ల, వారి దివ్యప్రభవనాలపట్ల, శ్రీకరక్షణలో సాహస కృత్యాలపట్ల ఆనాటి జనతాహృదయాలు కలిగిన జంకేమి. "దుర్గ ప్రభువుని కూతురు"ను కథానాయికగా తీసుకొని "దుర్గేశనందిని"ని సృష్టించాడు. అలాగే, సర్ వాల్టర్ స్కాట్ కూడా. "రిపబ్లేషన్" నాటి నుండి 18 వ శతాబ్దందాకా ప్రజల్ని దుర్గతి సంభవించిన రాజకీయ, మతపరమైన పోరాటాలను యితి వృత్తంగా తీసుకున్నారు.

ఉదా॥ బాపట్లలో నవలా వ్రాయకు శ్రీకారం చుట్టిన అట్టూరి పాపయ్య (1860-1926) 'దుర్గేశ నందిని'ని 1880 లో ఉర్దూలోకి అనువదించడం ఆశ్చర్యం చెందాల్సిన విషయమేమీకాదు. ఆయన కూడా స్కాట్ రచనలచేత ప్రభావితుడై తన నవల "మాలిక్ ఉల్-అజీజ్ వర్జీనియా"ను స్కాట్ 'టాలిస్మన్' అనా రంగా రచించాడు. ఇస్లామ్ చరిత్రలో కొన్ని మిట్టాల అధ్యాంచేసుకొని రచనలు సాగించి తన సమకాలీనులను ప్రాభావితం చేయ్యా లనుకున్నాడాయన.

అయితే, వీరేశలింగంగారు అందుకు భిన్నంగా, ప్రజాతంత్ర భావాలు, సమానత్వ ధోరణులు కలిగిన కొత్త మధ్య తరగతి వర్గానికి చెందినవాడు అందుకనే ఆంగ్లేయ, గోల్డ్ స్మిత్ రచించిన 'వికార్ ఆఫ్ వేక్ ఫీల్డ్'ని ఎంచుకున్నాడు. మధ్యతరగతికి చెందిన ఒక వికార్ ఆశలను, ఆకాంక్షలను విశాల దృక్పథాన్ని, అతని కుటుంబాన్ని, గృహాన్ని, "సమ్యగ్రగతి కుటుంబ దారిద్ర్యాన్ని, అత్యగౌరవాన్ని వాటికియగా వ్యక్తీకరించేవే" రచనను ఎంచుకున్నారు.

"రాజశేఖరచరిత్ర"లో ఆయన హిందూ కుటుంబ జీవితాన్ని, మత బాధలను, దైవ రాధన సన్నివేశాలను, తమ భావాలను ఎంచుకొనే పాత్రల్ని పైతంలేని స్త్రీల దుస్థితిని వర్ణించాడు

పునర్జీవన దశకు చెందిన సృజనాత్మక రచనా కర్తలు-మన పత్రిక తన ప్రకటిత లక్ష్యాన్ని ఎక్కువమైనా అయిన జరపాలంటే మంచి విస్తృత స్థాయిలో ప్రతిభల నిను ఎదుర్కొనాల్సి వుంటుంది"

ప్రతిభ అధికారులను సైతం ఆయన విడిచి పెట్టలేదు "దేవక వర్ధిని"లో ఆయన ఆయనంటే దాడి నొక్కాన్ని చేసిన తర్వాత ఆయన మిత్రుడు రామకృష్ణయ్యగారాయన కిలా రాశాడు:

"నిన్నెన్నో వాళ్ళపై దాడిచేస్తూ మీద మీ పత్రికలో నాపేర్యాలు గడిచిన్నుడిలా నాకు భయం కలుగుతూవుంటుంది. ఇలాంటి ఎన్నో ఒక సందర్భంలో నువు శిక్షల్లో యుద్ధంకంటూరని నాకు భయం వేస్తోంది మీకు తెలియనుండి కిత్రుపు లున్నారు... మీ ప్రతిక గ్రామ సందర్శకులు అన్నపరిగారిక గురించి పురోహిత సంయోగాన్ని గురించి స్త్రీలోలాని గురించి. మీ రాతలు ఇదివరకు చదివాను... మెజస్ట్రేట్లతోనూ క్రిమినల్ జడ్జీలతోనూ మీకు తగాదా పడటం నాకు యిష్టంలేదు"

ప్రలాపనలతో, పారడీలతో, వ్యంగ్య రచనలతో, అపహాస్యాలతో నిండివుండే "హాస్య సంజీవని" పాఠకులకు అనందదాయకంగా వుండటంతోబాటు, సమాజంలో మూఢ విశ్వాసాలపైనా, ఛాంద సాచారాలపైనా తీవ్రంగా ఎక్కుపెట్టేది.

నిఘా నిరాహారంగా సమయంలో ఆయన చేసిన నవ చిన్నవాణిమునైనది ఆయన కాత్మార్థిలను అధ్యయనం చేసి, విధవా వివాహాలు శాస్త్ర సమ్మతమైనవని నిరూపించడం తోను, వాస్తవాలల్లో ఛాందస పండితులను ఓడించడంతోనే సరిపెట్టకో లేదాయన, కేవలం దర్శలూ వాదోపవాదాలే వదిలి పోవని ఆయన గుర్తించాడు.

నిఘా వివాహాలు జరిపేందు కాయన ఒక ఉద్యమాన్ని నిర్వహించాడు అటు వంటి నిఘా వివాహాల్లో తొలి వివాహం (ఒక నిరుపేదకి ఒక వధువుకి మధ్య) 1881 డిసెంబరు 11 న జరిగింది. 1892 నాటికల్లా ఆయన అటువంటి వివాహాలు 29 వి. మూర్తుల, మూఢాచార నిరాకరణలో తీవ్ర వ్యతిరేకతను ఎదురించి జరిపించాడు

వీరేశలింగంగారు:

"తొలి" తెలుగు నవలా రచయితగా;

"తొలి" తెలుగు వ్యాకరణకర్తగా,

"తొలి" తెలుగు నాటకకర్త రచయితగా (మౌలిక నాటకరచయితగా, ప్రహసన రచయితగా; "తొలి" పిట్టకథా గ్రంథ రచయితగా (హక్స్లీ పుస్తకం ఆధారంగా ఆయన శరీర శాస్త్రంపై తెలుగులో గ్రంథ రచన చేశారు);

"తొలి" బండికావ్య రచయితగా;

"తొలి" స్త్రీయత్రిత్ర రచయితగా;

"తొలి" 'తెలుగుకవుల చరిత్ర'కారుడిగా ప్రసిద్ధి చెందారు.

ఆయన ఆధునిక పత్రికా రచనకు, ఆధునిక నవల రచనకు. ఆధునిక తెలుగు వ్యంగ్య రచనకు పితామహుడు

1919 మే 27 న అస్తమించిన వీరేశలింగంగారు నిస్సందేహంగా ఆధునిక మహాపురుషుల్లో ఒకరు.

ఆర్థిక కార్యక్రమం సత్వర అమలుకై పాదయాత్రోద్యమం :

వేలూరు సభలో శ్రీ రాజేశ్వరరావు ఉద్బోధ

(విశాలాంధ్ర విలేకరి)

చిలకలూరిపేట, ఏప్రిల్ 17

భారత కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ చండ్రపుల్లారెడ్డి రాజేశ్వరరావు నిన్న చిలకలూరిపేట నుండి బయలుదేరిన పాదయాత్రాదళంతో కలిసి 7 మైళ్ల దూరంలో వేలూరు గ్రామంలో పాదయాత్ర చేశారు.

ఈ పాదయాత్రాదళం శ్రీరాజేశ్వరరావుతో పాటు గుంటూరుజిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ వల్లూరి గంగాధరరావు, జిల్లా మహిళా సమాఖ్య నాయకులు శ్రీయుతులు గుమ్మడి రాజేశ్వరి, కనపర్తి పద్మావతి, అత్తలూరి సౌజన్యమ్మ, జిల్లా యువజన సమాఖ్య అధ్యక్షులు శ్రీ యస్. వెంకటప్పయ్య, విద్యార్థి నాయకులు శ్రీ గోపాల కృష్ణ మున్నగువారు బాగా వున్నారు

మానికొండవారిపాలెం

ఈ పాదయాత్రాదళం సాయంత్రం చండమూడినుంచి బయలుదేరి మానికొండవారిపాలెం రాగానే గ్రామ ప్రజలు శ్రీ రాజేశ్వరరావును, పాదయాత్ర దళానికి ఘన స్వాగతమిచ్చారు.

గ్రామంలో సభ

పాదయాత్రా దళం విశ్రాంతి తీసుకుంటూ గ్రామంలో ప్రతిఇంటా తిరిగారు. తర్వాత గ్రామ పంచాయితీ మాజీ సర్పంచ్ శ్రీ కల్లి రామిరెడ్డి అధ్యక్షతన సభ జరిగింది. శ్రీ చండ్రపల్లి రాజేశ్వరరావు 20 అంశాల అర్థిక కార్యక్రమ ప్రాముఖ్యతను వివరించి రైతులు పండించు పంటలకు గిట్టుబాటు ధరలు కావాలని ఇందుకు రైతు కూలీల ఐక్యత అత్యవసరమని ఉద్బోధించారు

అనంతరం పాదయాత్రా దళం భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధానకార్యదర్శి శ్రీరాజేశ్వరరావు అధ్యక్షతన వేడుకగా పాదయాత్రాదళం వేలూరు గ్రామానికి బయలు దేరింది.

వేలూరులో ఘనస్వాగతం

వేలూరు గ్రామ ప్రజలు ఎర్రయా కమ్యూనిస్టు నాయకులు శ్రీ కరణం రంగారావు, ప్రజాసంఘాల నాయకులు శ్రీయుతులు కందిమళ్ళ రామస్వామి, కొండ్రిదుంట రామమూర్తి, కరణం కోటేశ్వరరావుల నాయకత్వమున ఎర్రజెండాలు, బ్యానర్లు, డప్పులు, బ్యాండు మేళములతో సాంప్రదాయ రీతిన బుక్కా వల్లకుంకుమ ఎదురొచ్చి పూలమాలలు వేసి ఘన స్వాగత మిచ్చారు. కమ్యూనిస్టు సాంప్రదాయముల విశాగస్థులైన వేలూరు గ్రామ ప్రజలు శ్రీ రాజేశ్వరరావు పాదయాత్రా దళంలో ముందుకురుకుతుంటే సుశిక్షిత సైనికులవలె నిలిచి లాల్ సలాం, లాల్ సలాం కామ్రేడ్ రాజేశ్వరరావు అని నినదిస్తూ లాల్ సలాం చేశారు.

గ్రామంలో అలంకరణలు

పాదయాత్రా దళంతో కలసి తమ ప్రియతమ నాయకుడు శ్రీరాజేశ్వరరావుకి గౌరవ సూచకంగా వేలూరు గ్రామాన్ని ప్రజలు, వారి కార్యకర్తలు ప్రతిమనిని ఎంతో రమణీయ స్వాగతాన్ని తెలియజేయడంలోను అడుగు పథకాలతోను, వ్యత్యాసంగా అలంకరించారు.

1000 మందితో ఊరేగింపు

మధ్యన పాంచాలదాయముతో దూపాం దిన వేలూరు గ్రామ ప్రజలు ఊరేగింపుగా ముందు భాగాన తప్పెట్లు, తాళాలు, బ్యాండు మేళంతో ప్రధానాకర్షణంగా కళాకారులు విచిత్ర వేషాలు వేసుకొని అయిదడుగుల ఆడుగులు వేసుకుంటూ నృత్యాలు చేస్తూ వెనుక వెలూరు గ్రామంలో కమ్యూనిస్టు ఉద్యమం కొనసాగిస్తూ ప్రాణాలు అర్పించిన అమరవీరులు అడుగుల మృతి చిహ్నంగా ఎర్రజెండాలను పుచ్చుకున్న ఆరు ఎర్ర బంధు ముందువరుసలో నడిచారు

20 అంశాల అర్థిక కార్యక్రమం వర్ధిల్లాలి.

పాద యాత్ర దళాలు వర్ధిల్లాలి.

20 అంశాల అర్థిక కార్యక్రమం వెంటనే చర్యలుగా అమలు జరపాలి

కామ్రేడ్ రాజేశ్వరరావు జిందాబాద్. కమ్యూనిస్టుపార్టీ జిందాబాద్ అని మహోత్సాహంతో నినదిస్తూ మహోన్నత యాత్రాదళం గ్రామంలోనికి సాగింది

సాయంత్రం 5½ గంటలనుంచి రాత్రి 8½ గంటలవరకు పూరేగింపుగా వీధి వీధికి వెళ్ళి 20 అంశాల అర్థిక కార్యక్రమ పదాన్ని వినిపించింది.

ఊరేగింపు సాగిపోతుంటే ప్రతి ఇంటి వద్ద వృద్ధులయిన శ్రీ పురుషులు పుంకింపోతూ చూచారు. ప్రతి ఒక్కరూ గౌరవ సూచకంగా 410 గజాలు పూరేగింపు వెనుక నడిచారు. పేద, దిగువ కౌలుదారులు లేకుండా రైతు కూలి వ్యవసాయం, కులమత విచక్షణలు పక్కనిరించి అన్నదమ్ములలాగా, ఒక్క కుటుంబ సభ్యులు లాగా పూరేగింపులో పాల్గొన్నారు. ప్రతి బజారులను ఆ వీధిలోని ప్రజలు స్త్రీలు, పురుషులు గుంపులు గుంపులుగా వచ్చి పూరేగింపుకు జాగస్తులయ్యారు.

ఎర్రజెండాల ఆవిష్కరణ

ఎర్రజెండా కొరకు కమ్యూనిస్టు పార్టీ కొరకు ప్రాణార్పించిన వీరుల గిడ్డం మోసే ఆళ్ళ వెంకయ్య కాకాని రామకృష్ణయ్య, బద్దా రామారావు కొండ్రిదుంట రాములు, దండా అంకమ్మ గారుల స్మృతి చిహ్నంగా ఆ వీరులు నివసించిన ప్రాంతములో ఎర్రజెండాలను భారత కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ చండ్రపల్లి రాజేశ్వరరావు ఎగురవేశారు.

అనంతర నిర్మాణంలో అమరవీరుల స్మృతి చిహ్నంగా నిర్మిస్తూ స్తూపంపై ఏర్పరచిన అమరవీరుల పేర్లన్ని శిలా ఫలకాన్ని శ్రీ రాజేశ్వరరావు ఆవిష్కరించారు.

